124) శ్రీ

ప॥ ఎంత వాటువడె నీశ్వరుడు। జంతువుల కేది సతమోకాని॥

చ॥ వోయుచు లోలో నొకదేహమునకె। యేమి రచించెను యీశ్వరుడు।
కామించి మోక్షమునకునైతే। వోమినస్రిష్టులు వొకటీ గావు॥

చ॥ భోగించబుట్టిన భూతకోట్లను। యెగతి మోచీ నీశ్వరుడు।
చేగదేర తనసేవకు జొచ్చిన-। యోగము సులభం బొకటొకటిని॥

చ॥ పన్నినజగముల ప్రాణాధారము। యెన్నిట నున్నా డీశ్వరుడు।
కన్నులశ్రీవేంకటపతి యని కని। వున్నవేళ తమవునికే సుఖము॥